విషయము నెం. 60 :

రి.క.నెం.1781/86-జి5.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం ఎ.పి.యస్. ఆర్.టి.సి. ఎంప్లాయిస్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లేఅవుట్ - సర్వే నెం. 11/2 - బొబ్బాడిపేట, తోటపాలెం గ్రామము - లేఅవుట్ అనుమతి కోరడమైనది.

ఎజెండా నోటు :

ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క ఎంప్లాయిస్ కోపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటి లిమిటెడ్, విజయనగరం కార్యదర్శి వారు సర్వే నెం. 11/2, బొబ్బాడిపేట, తోటపాలెం గ్రామములో, విజయనగరం మొదటి డ్రాఫ్ట్ లేఅవుట్, నగరాభివృద్ధి సంస్థ అనుమతి కొరకు ప్లానులు పెట్టి యున్నారు. యిది 11 ఎకరముల స్థలము.

పైన చెప్పిన లేఅవుట్ ఈ కార్యాలయపు లేఖ నెం. 1781/86-హెచ్1, తే/28-10-1986దీన విజయనగరం మునిసిపల్ కమీషనరు వారి ద్వారా విడుదల చేయుట జరిగినది. దీనియొక్క డి.యల్.పి.నెం. 4/86. ఈ క్రింది షరతులు లేఅవుట్ విడుదలకు విధించడమైనది.

1. పైన చెప్పిన సొసైటీ వారు 25 అడుగుల నుండి 30 అడుగుల రోడ్డును గోకపేట గ్రామము ద్వారా వేయవలసి యున్నది.
2. కమీషనరు, విజయనగరం మునిసిపాలిటి వారు పైన తెల్పిన లేఅవుట్‌లో ఖచ్చితమైన అభివృద్ధి కార్యక్రమములు సొసైటీ ద్వారా జరుగునట్లు చూడవలసి యున్నది.
3. ఆంధ్ర ప్రదేశ మునిసిపల్ చట్ట ప్రకారం పై లేఅవుట్ స్థలం యొక్క తనఖా మరియు అభివృద్ధి ఛార్జీ రుసుములు చెల్లించునట్లు కమీషనర్, విజయనగరం మునిసిపాలిటి వారిచే జరుగవలసి యున్నది.
4. ఈ లేఅవుట్ విడుదల అయిన 6 నెలలో సొసైటీ వారిచే లేఅవుట్ అభివృద్ధి కార్యక్రమములు జరుగవలసి యున్నది.
5. కమీషనరు, విజయనగరం పురపాలక సంఘం వారి సిఫారసు మేరకు ఫైనల్ లేఅవుట్ యొక్క ప్లాను, లేఅవుట్ అభివృద్ధి అయిన తరువాత విడుదల చేయబడును.

(దయచేసి తిరిగిచూడుడు.2/-)

లేఔట్ యజమాని పైన చెప్పిన అభివృద్ధి కార్యక్రమములు నిర్ణీత గడువులో చేయలేని కారణమున, కమీషనరు, విజయనగరం పురపాలక సంఘం వారు ఒక నోటీసును సొసైటీకి అభివృద్ధి ఛార్జీలు మునిసిపల్ యిచ్చినారు వారి ఎస్టిమేటు ప్రకారం చెల్లించమని కోరి యున్నారు. పై విషయమై లేఔట్ యజమాని కమీషనరు గారికి ఒకసారి అంత మొత్తం చెల్లించలేమనియు, మరియు బిల్డింగు అప్లికేషన్లు అనుమతి కోసం పెట్టినపుడు దానియొక్క రుసుము తదనుగుణముగా చెల్లించగలమని పేర్కొని యున్నారు.

ఈ దిగువ సూచించిన విధముగ విజయనగరం పురపాలక సంఘం వారి టెక్నికల్ నోటు పొందు పరచడమైనది.

1. సొసైటీ వారు పైన తెలిపిన అభివృద్ధి కార్యక్రమములు చేపట్టలేరని మరియు దీని విషయమై ఖాళీ స్థలం మరియు రోడ్లు అప్పగించుటకు అంగీకరించిరి.

2. సొసైటీ వారు సుమారు 50 శాతం మెంబర్లు డెవలప్‌మెంట్ ఛార్జీలు చెల్లించుటకు అంగీకరించిరి.

3. పూర్తి సొమ్ము రాబట్టునంతవరకు సొసైటీ వారు ఏవిధ అభివృద్ధి కార్యక్రమములు గూర్చి అభ్యంతరములు తెలుపమని చెప్పియున్నారు.

4. బిల్డింగు అప్లికేషన్లు అనుమతి ఒకసారి పెట్టుటకు అంగీకరించిరి.

5. వారియొక్క కోరిక అంగీకరించని యెడల పై చెప్పిన లేఔట్ భవిష్యత్తులో అభివృద్ధి కాదని మరియు అనధికార కట్టడములు జరుగునని చెప్పిరి.

పైన చెప్పిన కారణముల దృష్ట్యా విజయనగరం మునిసిపాల్టీ వారు ఈ దిగువ షరతులతో లేఔట్ విడుదలకు సిఫారస్ చేసి యున్నారు

1. 50 శాతం బిల్డింగు అప్లికేషన్లు ఒకసారి పెట్టుటకున్నూ, తదుపరి ఛార్జీలు చెల్లించుటకున్నూ,

2. రెగ్యులర్ లేఔట్ విడుదలకు ముందుగా, ఓ/ఎస్ ఖాళీ స్థలములు మరియు రోడ్లు అప్పగించుటకున్నూ,

3. పూర్తి ఛార్జీలు చెల్లించేవరకు వారు ఏవిధ అభివృద్ధి పనుల కోసం కోరడం జరుగదని.

(దయచేసి తిప్పిచూడుడు.. 3/-)

4. మునిసిపల్ యింజినీరు వారు వెంటనే పై చెప్పిన మొత్తం అభివృద్ధి ఛార్జీలు రాబట్టుటకు సత్వర చర్య తీసుకొనుట.

సొసైటీవారి తరపున కమీషనరు, విజయనగరం మునిసిపాలిటీ వారు పై తెలిపిన అభివృద్ధి కార్యక్రమములనియు, చెల్లించవలసిన రుసుములతో అభివృద్ధి చేయగలరా? అని నగరాభివృద్ధి సంస్థ కోరడమైనది.

యిది సమ్మతమని విజయనగరం పురపాలక సంస్థ వారు తెలిపియున్నారు.

యిందుమూలముగా తెలియజేయునదేమనగా, పైన చూపిన లేఅవుట్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యొక్క ఉద్యోగుల సొసైటీ మరియు వారు 50శాతం మెంబర్లు తగిన రుసుం కట్టుటకున్నూ, బిల్డింగు అనుమతి కోసం దరఖాస్తులు పెట్టు నుద్దేశముతో యున్నారు. ఈ విషయమై నగరాభివృద్ధి సంస్థ ఆమోదం కోసం పై చెప్పిన లేఅవుట్ షరతుల మేరకు విడుదల చేయవలెనని కోరడమైనది.

1. రోడ్లు, నీటి సదుపాయములు, వీధి దీపములు మరియు లేఅవుట్ అభివృద్ధి చేయవలసినదిగనూ,

2. రోడ్లు మరియు ఖాళీ స్థలం విజయనగరం మునిసిపాలిటీ వారికి అప్పగించవలెనని షరతులు విధించడమైనది.

కావున పై విషయము నగరాభివృద్ధి సంస్థ అనుమతి కోరడమైనది.

